వరద ముంపు సమస్యలను పరిష్కరిస్తాం..

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
● హైకోర్టుకాలనీ, బీడీఎల్ కాలనీల్లో పర్యటన

ఎల్బీనగర్ , మే 29 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో వరద ముంపు సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టుకాలనీ, బీడీఎల్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆయా కాలనీల్లో పర్యటించి వరదనీటి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో వరద ముంపు సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. గతంలోనే వరదనీటి ట్రంక్‌లైన్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశామని, అయితే ప్రైవేటు వ్యక్తి స్థలం ఇవ్వడానికి నిరాకరించారన్నారు. అయితే ప్రస్తుతం ఈ పనుల విషయంలో వేగాన్ని పెంచుతామని, ఎత్తు పల్లాలను చూసుకుని అధికారులు వరదనీటి ట్రంక్‌లైన్ పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పనుల విషయంలో కాలనీవాసులు తమకు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ రమేశ్‌బాబు, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు దీపావళి శ్రవణ్ శ్రీకాంత్ కాలనీవాసులు సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, మురళి, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికారులు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాస్మోపాలిటన్ కాలనీ నూతన కార్యవర్గసభ్యులు

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతాం.. : ఎమ్మెల్యే

మన్సూరాబాద్ : డివిజన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కాస్మోపాలిటన్ కాలనీ కార్యవర్గసభ్యులు బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాస్మోపాలిటన్ కాలనీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. వర్షాకాలంలో కాలనీల్లో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్, కాలనీ అధ్యక్షుడు రుద్ర నరసింహ, ఉపాధ్యక్షుడు జి. యుగంధర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ గిరిజాల, కోశాధికారి వనం భాస్కర్, సంయుక్త కార్యదర్శి డి.నగేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ సయీదుద్దీన్, గౌరవ సలహాదారులు సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల జాప్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

● బడంగ్‌పేటలో పనులను పరిశీలించిన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేటలో ఇంటిగ్రేటెడ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, మే 29: బడంగ్‌పేట, తుక్కుగూడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పనుల్లో జాప్యంపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లపై మండిపడ్డారు. బడంగ్‌పేటలో రూ. 4 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. సంబంధిత అధికారులతో పనుల జాప్యంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మార్కెట్ పనులు నత్తనడకన సాగడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. బడంగ్‌పేట, తుక్కుగూడలో మాత్రమే మార్కెట్ పనులు జరుగుతున్నాయన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి మార్కెట్ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని ఎమ్మెల్యే మండిపడ్డారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సకాలంలో ఇంటిగ్రేటెట్ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న మార్కెట్‌లలో ఏ మాత్రం నాణ్యత లోపించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, బీమిడి జంగారెడ్డి, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

● ఎమ్మెల్యే బండారిని కలిసిన భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్



సమస్యలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న భగాయత్ సభ్యులు

రామంతాపూర్,మే 29 : ఉప్పల్ భగాయత్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల హనుమంతారెడ్డి, సభ్యులు గోనె అర్జున్ రెడ్డి , పలువురు సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ అధికారులు ఉప్పల్ భగాయత్‌లో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తున్నా.. కనీసం రోడ్లు,పరిసర ప్రాంతాల శుభ్రతను పట్టించుకోవడం లేద న్నారు. లేఔట్ మొత్తం చెత్తతో నిండి పోయిందన్నారు. లేఔట్‌లో ఎక్కడికక్కడ డ్రైనేజీ పొంగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదన్నారు. రాత్రిపూట ఇళ్లలో దొంగలు పడుతున్నారని, స్ట్రామ్ వాటర్ 80 ఫీట్ల రోడ్లపై పొంగుతుందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, నవీన్, సురేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శోభ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలిలోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

మల్కాజిగిరి, మే 29: నియోజకవర్గంలోని దేవాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జూన్ 1నుంచి 3 వరకు జరగనున్న మౌలాలి డివిజన్, హెచ్‌బీ కాలనీ ఫేజ్-2లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం 22వ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వార్షికోత్సవంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించారని అన్నారు. దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షు డు పైళ్ల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్‌వీ రమణారావు, లక్ష్మిరెడ్డి, లక్ష్మీప్ర భావతి, కార్యదర్శి కేబీ ప్రసాద్, జితేందర్‌రావు, సంజీవరాణి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరు.. నిరుపేదను బతికించారు..

● దొరికిన రూ. 26 వేలను ట్రాఫిక్ పోలీస్‌కు అప్పగించిన హజీ
● బాధితుడికి అందజేసిన ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య

సైదాబాద్, మే 29 : రోడ్డుపై ఓ వ్యక్తి పోగొట్టుకున్న డబ్బులు మరొక వ్యక్తికి దొరకగా వాటిని ట్రాఫిక్ పోలీస్‌కు అందజేశాడు. ఆ ట్రాఫిక్ పోలీస్ నిరుపేద బాధితుడికి అప్పగించి మానవత్వం, నిజాయితీ చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చంపాపేటకు చెందిన రాములు తన కుటుంబ అవసరాల కోసం బంగారాన్ని పాన్‌బ్రోకర్ దుకాణంలో తాకట్టు పెట్టి వచ్చిన రూ. 26 వేలను తీసుకెళ్లే క్రమంలో రోడ్డుదాటుతుండగా కింద పడిపోయాయి. ఈ విషయాన్ని గమనించకుండా ఇంటికెళ్లిపోయాడు. ఇంటికి వెళ్లి చూసుకోగా కన్పించకపోవడంతో లబోదిమంటూ తిరిగి వచ్చి వెదకసాగాడు.

అప్పటికే అదే దారిపై వెళ్తున్న హజీ అనే యువకుడికి డబ్బు దొరకడంతో ఐఎస్ సదన్ చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న సంతోషిన గర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ వి. కృష్ణయ్యకు అందజేసి నిజాయితీ చాటుకున్నాడు. కొంతసేపటి తర్వాత బాధితుడు రాములు ఐఎస్ సదన్ చౌరస్తాలోని ఇబ్రహీంపట్నం బస్‌స్టాప్ ప్రాంతంలో డబ్బుల కోసం వెతుకుతున్నాడు. డబ్బులు కన్పించకపోవడంతో తీవ్ర దుఃఖంలో ఉన్న అతడిని గమనించిన హెడ్‌కాన్సిస్టేబుల్ కృష్ణయ్య పూర్తి వివరాలు తెలుసుకుని రాములుకు పోగొట్టుకున్న రూ. 26 వేలను అందజేశాడు. దొరికిన నగదును నిజాయితీగా ట్రాఫిక్ పోలీసుకు అందజేసిన హజీకి, తనకు నగదు అందజేసిన హెడ్‌కాన్సిస్టేబుల్ వి. కృష్ణయ్యలకు రాములు కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరూ నిజాయితీ చాటారని, మానవత్వం పరిమిళించిందని పలువురు కొనియాడారు.

బాధితుడు రాములుకు నగదును అందజేస్తున్న ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ వి.కృష్ణయ్య, హజీ

కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్

ఉప్పల్, మే 29 : విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఉప్పల్ భరత్‌నగర్‌లో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫీజుల పేరిట దోపిడీ చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పేదవాడికి విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. నిబంధనలు తుంగలోతొక్కుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ అన్వర్, హరీశ్, అరవింద్, సాయి, నరేశ్, విద్యాసాగర్, వినయ్, శివ, బన్నీ , తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సాయికిరణ్

ఆర్కేపురం, మే 29 : మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన సాయికిరణ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్నాడు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పీవీఆర్ డబ్బింగ్ అకాడమీ, ఎస్ఎన్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన 24గంటల నాన్‌స్టాప్ గాత్ర కళాకారుల స్వరార్చనలో సాయికిరణ్ రెండు గంటలపాటు నిర్విరామంగా సంగీతాలాపన చేశారు. పలువురు అతిథులు సాయికిరణ్‌ను అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో సుమన్ సాయికిరణ్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్‌ను అందజేశారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సినీనటుడు సుమన్ చేతులమీదుగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకుంటున్న సాయికిరణ్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కందుకూరు, మే 29 : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. అండర్-15 విభాగంలో మహారాష్ట్రలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో మండలంలోని సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఊటు ప్రేమ్‌కుమార్‌తోపాటు వరికుప్పల అభివర్షిత్ గెలుపొంది మెడల్స్ సాధించారు. బుధవారం ప్రేమ్‌కుమార్ మాజీ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆ విద్యార్థిని అభినందించి క్రీడల్లో మరింత రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండు, కోచ్ మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు క్రిష్ణనాయక్, గాదె కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమ్‌కుమార్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పచ్చిరొట్ట విత్తనాల స్టాక్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మేరీరేఖ

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

మేడ్చల్ కలెక్టరేట్, మే 29: పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మేరీ రేఖ కోరారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ ఏడాది గతేడాది కంటే ఎక్కువ విత్తనాలు రైతుల వినియోగార్థం అందుబాటులో ఉంచామన్నారు. 347 క్వింటాళ్ల విత్తనాలు ఉన్నాయని, పీఏసీఎస్, ఎఫ్ఎస్‌సీఎస్‌ల నుంచి రైతులు పొందవచ్చని ఆమె సూచించారు.

ఆదివాసీ విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మే 29: ఆదివాసీ విద్యార్థులకు సరైన వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పాపారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

మహిళా గొర్రెల కాపరిపై పాస్టర్ దాడి..

● నిందితుడు అరెస్టు

బడంగ్‌పేట, మే 29 : గొర్రెలు కాస్తున్న మహిళపై పాస్టర్ దాడి చేసిన ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం.. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడకు చెందిన పద్మ ఈనెల 24న సాయంత్రం 6 గంటలకు గొర్రెలను మేపుతుండగా దేవసహాయం అనే పాస్టర్ అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశాడు. భయపడిన పద్మ పక్కనే ఉన్న కిరాణా దుకాణంలోకి పరుగులు తీసింది. అయినప్పటికీ వెంటపడి దాడిచేశాడు. తన కుక్కతోనూ దాడి చేయించాడు. ఇది గమనించిన అక్కడే ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ శామ్‌సన్ ఈనెల 26న మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా మీర్‌పేట పోలీసులు 448,324,506,509 సెక్షన్ల కింద పాస్టర్‌పై కేసు నమోదు చేసి నిందితుడు దేవసాహాయంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

బాలుడి కిడ్నాప్‌నకు యత్నం.. కేసు నమోదు!

వనస్థలిపురం, మే 29 : బాలుడి కిడ్నాప్‌నకు యత్నించిన గుర్తు తెలియని ఆటోడ్రైవర్‌పై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంజాపూర్ సమీపంలోని మైత్రీ మోడోస్‌లో నివాసముంటున్న బాలుడు(7) మంగళవారం రాత్రి తమ ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు. అయితే అక్కడికి ఆటోలో వచ్చిన ఓ వ్యక్తి బాలుడితో మాట్లాడే ప్రయత్నం చేస్తుండటంతో స్థానికులు గట్టిగా ప్రశ్నించారు. దీంతో ఆటోలో వచ్చిన వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయమై బాలుడి మామ మనోజ్‌చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా పిల్లల్ని ఎత్తుకు వెళ్లే గ్యాంగ్‌పై నగరంలో సంచలన వార్తలు వస్తుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో కేసును ఛేదించేందుకు యత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని సీఐ అశోక్‌రెడ్డి ప్రజలకు సూచించారు.

హైదరాబాద్-శ్రీశైలం హైవేపై డేంజర్ బెల్స్!

● ట్రాఫిక్ సిగ్నల్స్ లేక మితిమీరిన వేగంతో వెళ్తున్న వాహనదారులు
● కందుకూరు మండలంలో నిత్యం ప్రమాదాలు
● పట్టించుకోని పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు

కందుకూరులో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

కందుకూరు, మే 29 : హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై వాహనాలు భారీ సంఖ్యలో మితిమీరిన వేగంతో వెళ్తుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గడుపుతున్నామని పేర్కొంటున్నారు. బస్‌స్టాపుల్లో బస్సుల కోసం వేచి చూసే తరుణంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. సెలవు రోజుల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఆదివారం వచ్చిందంటే చాలు ఏదోఒక ప్రమాదం జరుగుతున్నదని ఆందోళన చెందుతున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏవీ..

ఈ రహదారిలో కందుకూరు మండలకేంద్రంతోపాటు రాచులూరు, కొత్తూరు, గూడూరు, కొత్తగూడ, దెబ్బడగూడ, ముచ్చర్ల దాసర్లపల్లి గేటు వద్ద.. ఆయా గ్రామాలకు వెళ్లడానికి మలుపు తిరిగే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు. రోజూ ఏదో ఒక గేటు వద్ద ప్రమాదం జరుగుతూనే ఉన్నదని, ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగితో పాటు మరికొందరు మృతి చెందినట్లు చెబుతున్నారు. అనేక మంది గాయాలపాలై విగతజీవులుగా కాలం గడుపుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే బస్టాప్‌లు, మలుపుల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆర్ అండ్ బీ అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సాద మల్లారెడ్డి పేర్కొన్నారు.

పార్టీ పటిష్టతకు సమన్వయంతో పనిచేయాలి : భేతి

ఉప్పల్, మే 29 : పార్టీ పటిష్టతకు సమన్వయంతో పనిచేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకులు బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం హబ్సిగూడలో పార్టీ నేతల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి, సీనియర్ నాయకులు రాగిరి మోహన్‌రెడ్డి, పద్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థుల వికాసానికి కృషి చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, మే 29 : విద్యా సంస్థలు విద్యార్థుల వికాసానికి కృషి చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. రాంపల్లి శ్రీనివాసనగర్‌లో కిడ్జ్ ప్లేస్కూల్‌ను ప్రారంభించి మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 29 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా విద్యుత్ మరమ్మతుల చేపడుతున్నందున గురువారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ హనుమంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శివానీ హాస్పిటల్, 11కేవీ సలీమా కాతూన్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, 11కేవీ సోమనాథ్ టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 11 నుంచి 12 గంటల వరకు, 11కేవీ భవానీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు, 11కేవీ జీఎం నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ దర్గా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు, 11కేవీ జరాబే దర్గా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి 3:30 గంటల వరకు, 11కేవీ కుమ్మర్‌వాడీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ సాదత్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, 11కేవీ ధర్మవాత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, 11కేవీ ఫరాత్‌నగర్, 11కేవీ బడా బజార్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి ఒంటి గంట వరకు, 11కేవీ మౌలా కా చిల్లా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు, 11కేవీ ముత్తుజానగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, 11కేవీ చంచల్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 11కేవీ ఇస్లామియా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు,11కేవీ షా కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి 4 గంటల వరకు, 11కేవీ గుడిబౌలి ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, 11కేవీ చాదర్‌ఘాట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 11కేవీ సెవెన్ టెంపుల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు, 11కేవీ వాహేద్‌నగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, 11కేవీ గంజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 11కేవీ ఫర్హాత్ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు, 11కేవీ రైయిన్ బజార్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 11కేవీ మూన్‌స్టార్ ఫీడర్ పరిధిలో నెహ్రూనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ డ్రైల్యాండ్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాదర్బార్‌లో ప్రజలతో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, మే 29 : ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నా రు. ఉప్పల్‌లో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పలు కాలనీలకు చెందినవారు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పరమేశ్వర్‌రెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేస్తూ, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు

జవహర్‌నగర్, మే 29: రాష్ట్ర అవతరణ వేడుకలు వైభవంగా నిర్వహిద్దామని, ఇందుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని బుధవారం జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అధికారులకు సూ